ఆంధ్రభూమి వారపత్రిక

ఆదివారం 27-3-1977

ధన్యజీవులు

భానుభాస్కర్

ఉగాది కథానికల పోటీలో ద్వితీయ బహుమతి పొందిన కథ

హైదరాబాద్ ఎక్స్‌ప్రెస్ గమ్యం చేరడానికి అత్రుతగా ముందుకు సాగుతోంది. కాదు. పరుగెడుతోంది, ఎనలేని ఆలోచనలతో సతమత మవుతున్న భాస్కర్ దృష్టిలో.

చల్లనిగాలి రివ్వున వీస్తోంది. బయటకు చూస్తే అంధకారం. కమ్ముపొడిచినా, కనుపించని చీకటి. ఎక్స్‌ప్రెస్‌లో కూడా లైట్లార్పి వున్నాయ్!

డ్రయివర్‌నేని చూచాడు. లీలగా వెనక్కి పరుగెడుతున్న చెట్లు చేమలు వగైరా. ఎదురుగా వచ్చే బాహనాల లైట్ల వెలుగులో ప్రంటువిండో గ్లాసులో నుండి స్పష్టంగా కన్పిస్తున్నవి. నిశ్శబ్ద వాతావరణంలో ఇంజన్ హోరుతప్ప మరేమీ విన్పించడంలేదు. కొందరు తోగుతున్నారు. మరి కొందరు కుదుపులకు వూగుతున్నారు.

భాస్కర్ ఆలోచనల్లో గమ్యం కన్పిస్తోంది. తాను కలుసుకోబోయే సత్యం కన్పిస్తున్నాడు. రెండు రోజుల క్రితం తనకొచ్చిన ఉత్తరం కన్పిస్తోంది. పెళ్లమని ప్రోత్సహించే మిత్రులు కన్పిస్తున్నారు.

కాని, అతనికి కనిపించనిది, అర్థంకానిది ఒక్కటే! సత్యం తన నెందుకు రప్పిస్తున్నట్లు? అప్పాయింట్ మెంటెందుకు కలిగించినట్లు? అర్థంకాని ప్రశ్నగా మిగిలిపోయింది.

తన వెనకాల బోలెడంత ఆస్తివుంది. ఐశ్వర్యంవుంది. లెక్కలేనంత మంది స్నేహితులున్నారు. అడ్డానికి ప్లేయింగ్ కార్డులున్నాయి. త్రాగడానికి బ్రాందీ వుంది. అనుభవించడానికి అమ్మాయిలున్నారు. ప్రేమనగర్‌లో నాగేశ్వరరావులా ఆడగలరు. దేవదాసులో నాగేశ్వరరావులా త్రాగగలరు. తన కేమీ లోటులేదు. అలాంటప్పుడు ఈ అప్పాయింట్‌మెంట్ ఆర్డర్‌మీద తాను పోగలడా? లేదు. కాని..... సత్యం సంతృప్తికోసం.....తనకు పరిసరాల మార్పుకోసం...

అయినా... సత్యం మాత్రం త్రోసేస్తాడనన్నీ! ఉద్యోగం పురుషలక్షణమంటాడు. ఆస్తి, ఐశ్వర్యం శాశ్వతం కాదంటాడు. అయినా... అవి చూచుకోడానికి తల్లి తండ్రులున్నారు కదా! అంటాడు. పెళ్ళికాలేదు కదా! తాలీగా తన ప్రక్కనుంచేనేం? అంటాడు, అందంగా మాట్లాడ్డానికి ప్రయత్నిస్తాడు గాని, దానికర్థం వుండదు. పెడర్థంరాదు. అందుకే...ఆ అమాయక త్యాగానికిముగ్ధుడై, తాను గౌరవించాడు. సత్యమంటే భాస్కర్‌కెంతో అభిమానం.

అందుకే...బదు పేలు ఖర్చయినా బాధపడకుండా సత్యానికి టాబ్ పేయించాడు. అందంగావుండే ఇల్లు అమర్చాడు సిగరేట్ కాలుస్తాడు. అదయినా కంపెనీ బలవంతం మీద...చూచి, వోర్వలేని మేనేజర్ డిస్‌మిస్ చేశాడని తెలిస్తే, పదిహేను వేలు పెట్టుబడిపెట్టి, బిజినెస్ ఎన్నెన్నో అంటాడు, ఏవేవో చెబుతాడు అతనికేం...అనడానికెన్నో అంటాడు. తాను మాత్రం...

కాని ... సత్యమన్నవన్నీ ఒప్పుకోవాలి. ఎందుకంటే..... ఒకనాడు సత్యం అమాయకుడు. నోట్లో వ్రేలుపెడితే కొరకలేడు సరికదా శుభ్రం చేస్తాడు. చాచిపెట్టి లెంపకాయకొడితే, మరో లెంపకాయ కొట్టడు గాని. బూరెలా వుబ్బిన బుగ్గను అప్యాయంగా తడుముకుంటాడు. చాచిపెట్టి తన్నితే, ఆ కాలికే శుశ్రూష చేసి, మళ్ళీ తన్నడానికి సిద్ధం చేస్తాడు. రన్ చేయిమన్నాడు. ఏమనుకున్నాడో, ఏమో...ఒప్పుకున్నాడు. గమ్యంచేరుకున్నాడు.

అప్పట్నుంచి సత్యాన్ని ఉత్తరాల్లో చూస్తున్నాడు. అమాయకమైన సత్యం ముఖం అద్దంలోలా కన్పిస్తుంటే, ముత్యాలొలికిస్తున్నట్లున్న ముద్దుమాటలు రాస్తుంటే, అతని భాషాశైలికి ఆశ్చర్యపోయాడు.

జానెడుగున్న సత్యం వేరు. ఉత్తరాల్లో చూస్తున్న సత్యం వేరు. తేడా కొట్టొచ్చినట్లు కన్పిస్తోంది. కారణం ఎవరు?

> కాని, అతనికి కన్పించనిది, అర్థంకానిది ఒక్కటే! సత్యం తననెందుకు రప్పిస్తున్నట్లు? అప్పాయింట్ మెంటెందుకు కలిగించినట్లు! అర్థంకాని ప్రశ్నగా మిగిలిపోయింది. తనవెనకాల బోలెడంత ఆస్తివుంది. ఐశ్వర్యముంది. లెక్కలేనంతమంది స్నేహితులున్నారు.... అప్పాయింట్ మెంట్ ఆర్డరుమీదతను పోగలడా? లేదు, కాని, సత్యం సంతృప్తికోసం... తనకు పరిసరాల మార్పు కోసం.....

సత్యానికి ప్రేమంటే తెలియదు. కాని, పెళ్ళి చేసుకున్నట్లు రాశాడు. అందులోనూ ప్రేమవివాహం. అదగాలి తగుల్తుందంటుంటే, ఆమడదూరాన్నుండే వాడు అందమైన అమ్మాయితో అమర సౌఖ్యాలను అనుభవిస్తున్నా నంటాడు. హైస్కూల్ చదువులో పోరపాటున అమ్మాయి చెంగు తగిలితే, వదిలి ఒంటాలు చేసినవాడు, తాను ప్రేమించిన అమ్మాయిని బంగారు బాబులో నాగేశ్వరావుల జేబురుమాలుతో ప్రారంభమయి, కొంగు పట్టుకోవడంతో మించిపోయి, ముద్దెట్టుకుని, తన బాహువుల్లో బంధించేంతవరకొచ్చిందని రాశాడు. ఆ తర్వాత...ఒకసారి నౌబత్‌పహాడ్ మీద...మరోసారి పబ్లిక్‌గార్డెన్స్‌లో... ఇంకోసారి మ్యూజియంలో...చివరిసారి 'బా'లో కల్పుకున్నట్లు...తన గదికాహ్వానించి, సంతృప్తిగా కాలం గడిపినట్లు తెలిపాడు. ఇదంతా ఉత్తరాల్లో చదువుతున్న భాస్కర్‌కు తనముందున్న తెరపై ఈస్ట్‌మన్ కలర్‌లో నాయికా నాయకుల బొమ్మలాటను ఫోకస్ చేసినట్లనిపించింది.

చివరకు ఒకరోజు ... ఉత్తరం వచ్చింది. కాదు...గాలికి కొట్టుకొచ్చింది ముందు ఆశ్చర్య పోయాడు, తర్వాత నిర్ఘాంతపోయాడు. కనీసం ... ఇన్ని విధాల సహాయంచేసిన తననైనా ఎందుకాహ్వానించలేదోనని రవ్వంత బాధపడ్డాడు.

సత్యం పెళ్ళి చేసుకున్నాడు. హానీమూన్ నుండి తిరిగొచ్చి ఉత్తరంరాశాడు గుండెల్లో కలుక్కుమంది భాస్కర్‌కు. కాని...సత్యం అమాయకమైన ముఖం కన్పించి. "సారీ బ్రదర్! క్షమించు!" అంటుంటే కరగిపోయాడి. అవున్లే! సత్యంకూడా మనిషేగా! ఉప్పుకారం తిన్న శరీరమేగా! అయితేమటుకు ఇంత తెగువ, సాహసం ఎలావచ్చింది? అర్థంకాని ప్రశ్నగా మిగిలిపోయింది భాస్కర్‌కు.

ఆమె అందం అతడిని పిచ్చివాడిని చేసిందేమో! అయితేవాటుకు..... సత్యం ప్రేమపూజారయితే, ఆమె తెలుగు సినిమాలో హీరోయిన్‌లా ముందుకొచ్చి, ఆ మాయకుడిని ప్రేమించి,తన ప్రేమనర్పించే పిచ్చిదా? కాదు కాకూడదు కొత్తగా రిలీజయిన తెలుగు సినిమాగుర్తొచ్చింది,అందులో... మాంత్రికుడు "జపా...గపా... అనగానే శుద్ధ పెర్రెపెరలా, అచ్చం రాజబాబులా సన్నంగావున్న సన్నాసోకడు అమాంతం శక్తిమంతుడై, హీరోలా మారిపోయి, అమ్మాయినో దాన్ని రక్షించేపి, ప్రేమామృతాన్ని ఆమె హృదయంలో చొప్పించేసి, ఎన్నో కత్తి యుద్ధాలు, మరెన్నో ముష్టి యుద్ధాలు...చివరికెన్నో సాహసాలు చేసేసి, ఆ మాంత్రికుడిని చంపేసి, ప్రేమించిన ప్రియురాలినిపెళ్ళిచేసుకుని, రాజ్యాన్నే పరిపాలించేస్తాడు.

తున్నానంటాడు.

కలా! నిజమా! వైష్ణవమాయా! కాదు కలికాలమహిమ. పురుషుడు స్త్రీగా మారుతున్న ఈకాలంలో, స్త్రీ అదిశక్తిగా, అమెరూపాలు ఇరవైగా మారిపోతున్న ఈ కలియుగపు అడుగు జాడల నడిచేకాలంలో...ఆత్మశక్తిలో అణుశక్తి నిర్మించి, ధైర్యంగా అంతరిక్షంలో ఎగిరే ఈ రోజుల్లో...మన ప్రధాని 'గరీబీ హఠావో' పనిచెయ్యండి ప్రతిపక్షం రీసుకొండ'ని చాటి చెప్పినా అర్థకుతున్న పందరూపాయల కంటే ఎక్కువివ్వని ఇన్‌స్టిట్యూషన్ వోనర్స్. (ఒకప్పుడు క్లీనర్స్! కాని అది వారికి గుర్తులేదు. గుర్తురాదు రికమెండేషన్స్ గుప్పించి లక్షలకు లక్షలు పథకాలు పుట్టించి. చంతోమరెన్నో లక్షలార్జించే ఈ గాడిలింది ఎందికొక్కుల విశ్వరూపం శిఖరాలంలా ఉద్యోగస్థుల పాలిట విజృంభిస్తుంటే...పట్టించుకునే నాథుడులేని ఈ కలియుగంలో... పూర్ పెలో...సత్యంగాడు... ఒకనాటి సత్తిగాడు ... ఈనాడు రోమేంటిక్ హీరో అయ్యాడంటే ... నమ్మకేం చేస్తాడు భాస్కర్, నిజం తెలిసేంతవరకు చచ్చినట్లు నమ్మాలి. ఇంకా నయం! స్వర్గలైట్ పలుబడ్డాడనలేదు. తన గుండె ఆగిపోయేది.

మనఃపలకం మీద చాయా చిత్రం చెరిగిపోగానే కళ్లు విప్పి చూచాడు. భాస్కర్. తూర్పు రేఖలు విచ్చుకొని, సూర్యునికి సుప్రభాతంపలుకుతున్నాయి పట్టణ సరిహద్దులు సమీపిస్తూ, అలోచనలు మానమని హెచ్చరిస్తూంటే, బాల్ దాల్లే ఆపేయమంటూ గమ్యస్థానం చేరి ఎక్స్‌ప్రెస్ ఆగగానే, సూట్‌కేసు చేత్తో పట్టుకొని, బస్సుదిగి ఆటోకేసి నడిచాడు భాస్కర్.

* * *

తలుపు తట్టాడు భాస్కర్. మెల్లిగా తెరుపబడింది. ఎదురుగా.....

లోటుకుపోయిన కళ్లతో...మాసిన జట్టుతో...గీయని గడ్డంతో, రేగిన జుట్టుతో...చిరిగినవంచెతో...ఎండిపోయి, చీపురుపుల్లలావున్న మానవ

(మిగిలా 4వ పేజీ 1వ కాలంలో)

మన కళాకారులు:

నేటినటుడు:ఏనాటికీ వన్నె తరగనిదర్శకుడు

డి. రాజేశ్వరరావు

"ప్రపంచమే ఒక గ్రంథంగా, ప్రతి అనుభవమొక పాఠంగా" అలవర్చుకొని, మూడు దశాబ్దాలుగా తెలుగు నాటకరంగానికి సేవచేస్తూన్న రాజేశ్వరరావు జీవితం, అనుభవాలూ, అజరాలు, వెలలేని మణిపూసలు!

సామాన్యుడుగా పుట్టి, మరి సామాన్యుడుగా పెరిగి, తన దంటూ వ్యక్తిత్వాన్ని ఏర్పరచుకొని సొంత బాణీని నిర్ణయించుకున్న ఆ సామాన్యుడు,మామ్యుడు, శ్రీడి.రాజేశ్వరరావు.

"టీ కప్పులో తుఫాను నాటకకు డి. రాజేశ్వరరావు ప్రాణంపోశారు. ఆయన పాత్రపోషణ 'స్టేజీ'గా వుంటుందని కొంతవరకు, "అతి"గా నటిస్తారని నేనిదివరలో భావించాను. ఈ పాత్ర, పోషణలో కూడా ఈ లోపాలు కనపడకపోలేదు. కానీ, కొన్ని కొన్ని క్షణాల్లోఎంతో ఆనందాన్ని కల్పించింది ఆయన నటన. కొన్నికొన్ని శరీర భంగిమలు, మాటవిరుపులు మరచిపోవటం కష్టమని, 'ప్రవీణ్' ఒకప్పుడన్నారు.

రసజ్ఞులు రాజకీయ నాయకులు అశేషంగా ప్రస్తుతించిన రాజేశ్వరరావు నటనలో ఓసమాలు, ఎవరిదగ్గరా దిద్దుకోలేదు. డిగ్రీలు సంపాయించి, బాటినే భుజకీర్తులుగా పెట్టుకుని నేటికలెక్కిం. గతకాలపు స్వర్ణయుగాన్ని, నేటి ఏతావస్థలను పోలీజు చేయ్యలేదు. నన్యానాలకు, బిగుదులకు, పొగడ్తలకు వెంపర్లాడలేదు. ఎందుకంటే?-ఆయన కృషీవలుడు. స్వయంకృషితో నటనలో నడికారాలు, శ్రీయుతులు గోపీచంద్ బుచ్చిబాబు, వేటూరి సహకారానంద శ్రీ బాత్సవ, దాశరథి వంటివారి సాహచర్యంలో పాత్రల విశ్లేషణ, స్వధావానుభావాలు, శ్రీయుతులు బిల్లర భావనారాయణరావు, కె.యల్. పోతుకూచి సాంబశివరావు, పి.యస్.అర్. ఆంజనేయశాస్త్రి, ప్రఖ్యా రామమూర్తి, శివం వంటి సహచరుల సాంగత్యంవల్ల విషయపరిజ్ఞానం, క్రమానుక్రమాలు, స్వయం పరిశీలనశక్తి. అలవడ్డుకున్నారు. ఆయనను జీవితమే ఓ విశ్వవిద్యాలయం! నాటకరంగమే ప్రయోగశాల!

నూనూగు మీసాల పోరగాడు, మునలివేషంవేసి, తెలుగుప్రేక్షకుల్ని మంత్ర ముగ్ధులని చేసిన నిజం ఆంధ్ర పితామహ శ్రీమాడపాటి హనుమంతరావు చూసి, అనందంతో కౌగలించుకుని, ఆశీర్వదించినానాడు-ఆయన పొంగిపోలేదు. పాత ఒకరోజు, క్రొత్త ఒకవింతగా, మజిక. గాజుపూసకాదేదా తెలియక తీసివేతగా, చులకనగా మాట్లాడిననాడు, నిరాశతోక్రుంగిపోలేదు. ఎందుకంటే,ఎన్నోపాత్రల్లోనో దుఃఖించాడు; నిత్యజీవితబాధలను దిగమ్రింగి, హాస్య పాత్రలుధరించి, ప్రేక్షకులను రంజింపజాడు వెలుగుపీడలసయ్యాటలో, అటుజీవితంలోను, ఇటు రంగస్థలంపైనా జీవనసమరంలో మంచిచెడుల తారతమ్యాన్ని చూశాడు; అనుభవించాడు.

అందుకే—

"ఇంత అందంగా నాటిక (అగ్గి గుండెలు) రూపొందటానికి, ముఖ్యకారకులు శ్రీ డి. రాజేశ్వరరావు ఒకే పెట్టింగ్‌తోఏక్షాక్షరంగంలోఏక్షాక్షభాగం చేపుమనదృష్టినికేంద్రకరింపజేయడంలో వారినైపుణ్యం ప్రోత్సకమవుతుంది"— అని వారినైపుణ్యాన్ని ప్రశంసిస్తూ, నటీమణి, పమర్కుదురాలు, నటికేంద్ర ప్రభుత్వ సీనియర్ ఉద్యోగిని అయిన రమాదేవిగాడు ("విపులాచ పృథ్వీ-అంధ్రభూమి-30-4-64)" పదిహేను ఏండ్లక్రితమైనా రాజేశ్వరరావు తన రెండవ ప్రాణం ఈ నాటకాలేఅన్నట్లుగా అహర్నిశం వాటికోసమే వెంపర్లాడే బొల్సాహిత్య నటుడు రైల్వేలో అతిమామూలు ఉద్యోగం చేసుకుంటూ, పేరేవరో ఆర్థిక స్తోమత లేకుండా,పెద్ద కుంటుంబాన్ని పోషించుకుంటూ, అయన అనాటకాల స్వరణలోనే, అన్నిరకాల అనాంతరాలనూ ఎదుర్కొంటూ, కళాసేవచేస్తున్నారు. దర్శకుడుగా, నటుడుగా అయనకొక ప్రత్యేకస్థానం వుంది. బొల్సాహిత్య సమాజబృందంలో ఇలాంటి నిరాడంబరులను, నిజాయితీకల కళాసేవకులను ఇలోదికపైన గౌరవం ఇవ్వడం అందరి కర్తవ్యం సంగీతనాటక అకాడమీవారు శ్రీ రాజేశ్వరరావును. సభ్యత్వాన్ని ఇస్తే ఎంతైనా సముచితంగా వుంటుంది" అన్నారు.

అంతటి ప్రతిభావంతులు, రాజేశ్వరరావును, చాలసాదాగా, భేషజంలేకుండా తిరిగే రాజేశ్వరరావును, గురించి చెప్పాలంటే ఇంకా చాలావున్నాయి. ఈ మనిషి ఇంతటి ప్రజ్ఞావంతుడా అని ఈ నాటినటులు, దర్శకులు, కళాభిమానులు ఆశ్చర్యపోయే సంఘటనలు, అందరూతెలుసుకోవటం చాలా అవసరం.

సెంట్రాకేరియట్ కల్చరల్ ఎసోసియేషన్‌వారు, ఆంధ్రనాటక కళాపరిషద్‌లో ప్రదర్శించిన "మనిషిలో మనిషి", 'సత్యం-సుందరం' (రచన-ప్రఖ్యా శ్రీరామమూర్తి) నాటకాల దర్శకుడు శ్రీరాజేశ్వరరావు గోపీచంద్ గారి 'అభాగిని', మునిమాణిక్యంగారి "గృహప్రవేశం", బుచ్చిబాబుగారి 'ఆత్మవంచన', పద్మరాజుగారి 'వెలుగు నీడలు', కె.యల్. నరసింహారావుగారి 'క్రీనీడలు', చిల్లర భావనారాయణరావుగారి 'శకుంతల', 'పదవులు-పేదవులు' నాటకాలలో పాత్రధారణేగాక, దర్శకత్వం నెరపి, ప్రముఖసాహితీవరుల అభినందనలేగాక, పత్రికల ప్రశంసలు అందుకున్నారు. అంతేకాదు,ఎలూరులో జరిగిన రాష్ట్రస్థాయి శాంతి మహాసభల సందర్భంగా నిర్వహించిన వైజ్ఞానిక సాంస్కృతిక ప్రదర్శనల్లో 'ఉప్పెన' నాటకంలో శ్రీ కె.వేంకటేశ్వరరావులో. ఉత్తమ నటనకి ఇచ్చే ప్రథమ బహుమతిని పంచుకున్నారు.

హైద్రాబాదులో దక్కన్ రేడియోలో మొదట రేడియో కళాకారుడుగా ఉన్నారు. తెలుగుభాష, సంస్కృతి, కళలు నిరాదరణతో వున్నా నాడు, తెలుగు నాటకాలకు ప్రాచుర్యాన్ని, జనాదరణనూ కలిగించి, పూర్వపు నైజాం రాష్ట్రంలో, ముఖ్యంగా జంటనగరాలలో "తెలుగుదేలయన్న, తెలుగు భాషనాది, తెలుగుదేశమునాది" అని ఎలుగెత్తి చాటిన, కార్యదీక్ష దక్షుడు, శతాధికనాటక ప్రయోక్త రాజేశ్వరరావు.

'కళాభిమాని' నాటకంతో ప్రసిద్ధి, పరిణతి పొందిన రాజేశ్వరరావు, జీవితాన్ని, శక్తిని, కళకే అంకితంచేశారు.

తనకువచ్చిన విద్య, అడిగినవారికి లేదనకుండా పంచియిచ్చి, ఎందరో కళాకారులను తయారుచేసి, మరెందరో రచయితల నాటకాలకు ప్రాణంపోసిన రాజేశ్వరరావుకు లేనిదొక్కటే. "తృప్తి", ఇంకా నాటకరంగానికి సేవచేయాలన్న తపన, యింకా తెలుగు నాటకరంగం తన పరిధినీ,ప్రాచుర్యాన్నీ పెంపొందించుకోవాలన్న ఆవేశం, ఆకాంక్ష ఆయనకున్నాయి.

నిజంగా అయిన 'నేటినటుడు' ఏనాటికీ వన్నె తరుగని నాటక దర్శకులలో అగ్రగామి.

'నటరాజు' ఆయనకు మరింత శక్తి యిచ్చుగాక!

సామెతలలో వైరుధ్యాలు

> కాలం ప్రవాహశీలం. మానవ జీవితాలు ఈకాల ప్రవాహంలో కలిసిపోతాయి. కాని, ఆ జీవితాలు కొన్ని సమస్యలను ఎదుర్కొన్నప్పుడు వెలువడిన భావాలు, అనుభవాలు, తర్వాతి తరాల వారికి కథలుగా, గాథలుగా, ఆ మెతలుగా,సామెతలుగా నిలిచిపోతాయి. తర్వాత వాటిలో పరస్పర వైరుధ్యాలు వచ్చినా, రెండూ నిలుస్తాయి.

నందిని సిద్ధారెడ్డి

వర్తమానపూర్వీకులు తమ అనుభవాలను పడపోసి చెబితే అవి మనకిపుడు సామెతలైనాయన్న మాట. ఈ సామెతలు వ్యక్తుల జీవితాలు పూచిన అనుభవాలే కాబట్టి వాటిలో వాస్తవం లేకపోతేలేదు. సామెతలకు మరో అర్థం నానుడులు.

అయితే, ఈ సామెతల్లో పరస్పరం అనేక వైరుధ్యాలుండటం కద్దు. సమస్యలు, అనుభవాలు, పరిష్కారాలు అందరివీ కాబట్టి అవి ఒకటిగా లేకపోవచ్చు. 'లోకో భిన్నరుచిః' అనే సామెతని బట్టి మానవ స్వభావదృష్ట్యా గల కొన్ని సామెతలను నామమాత్రంగా పరిశీలిద్దా. "పదిమంది కలిస్తే సాధించలేని దేముంది." అనేది ఓ సూక్తిలాటి సామెత. నిజమే ప్రతి పనికీ ఐక్యత కావాలి. "ఐక మత్యమే మహాబలం" అనేదీ "కలసి ఉంటే కలదు సుఖం" అనేదీ పైసామెతకు రూపాంతరాలు. అవును ఏ పనిసాధించాలన్నా పదిమంది సహకారం కావలసిందే! పదిగడ్డిపోచలు కలిస్తే ఓ తాడవుతుంది. ఆ తాడులో ఏనుగునైతం బంధించవచ్చు.అలాగే పదిమంది కలిశారంటే ఏ పనయినా క్షణాలమీద జరుగుతుంది. నిశితంగా ఆలోచిస్తే ఈ విషయంలో నూటికి నూరు పాళ్లు నిజముందని తోస్తుంది.

ఇక ఈ సామెతను పరిశీలించండి: "పది మందిలో పాము చావదు!" ఈ సామెత దానికి భిన్నంగా కనిపించినా దీంట్లోకూడా వాస్తవంలేక పోలేదు.

ఓ పదిమంది చేరిన చోటికి ఓ సర్పం గనకవస్తే మనిషికో ఆలోచన వస్తుంది. తలా ఓ ప్రయత్నం చేస్తారు. ఈ రకరకాల భావాలమధ్య ఒక్కదారి కనిపించకపోగా, పైగా ఈలోపల పాము ఏదొంకలోనో మాయమవుతుంది. సహేతుకంగా ఆలోచిస్తే ఇందులోనూ సహజత్వం గోచరిస్తుంది.

"మంది పెరిగితే పనిపెరుగుతుంది." అనేకార్యసిద్ధి' దృష్టి సామెతకూ "మందెక్కువైతే మజ్జిగ పల్చన!" అనే సామెతకూ మధ్య ఇదే వైరుధ్యాన్ని గమనించవచ్చు.

అలాగే మరో సామెత "ఆలస్యం అమృతం విషం" అటువాగరిక ప్రజల్లోనూ, ఇటు గ్రామీణంలోనూ ప్రచారంలో ఉన్న సామెత ఇది. ఈ ఒక్క సామెతలోనే రెండు పరస్పర వ్యతిరేకార్థాలు కనిపిస్తాయి.

ఓ పండితుడి కొడుకు తండ్రంతటి తెలివి మంతుడు కాలేదనుకోండి. ఆవిషయాన్ని చెప్పేందుకో సామెత ఉంది. "పండిత పుత్రా పరమ శుంఠా!" అని.

అదే—మరో పండితుడి కొడుకు తండ్రిని మించిన పండితుడయ్యాడనుకోండి. అపుడు ఆవిషయాన్ని ప్రస్తావిస్తూ "పులి కడుపున పులి పుట్టక పోతే మేక పుడుతుందా??" అంటారు.

పైరెండు సామెతల్లోను సహజాతగుణం కొట్టొచ్చినట్టు కనపడుతుంది. కేవలం ఈ విషయం చెప్పడానికి గోపీచంద్ "పెద్దల సుద్దులు" అనే కథ రాశారు.

"అహింసాయుధంతో అన్నీ సాధించవచ్చు." అనేది ఓ హితవులాటి సామెత. బౌద్ధమతంలో పుట్టి గాంధీ నోట్లో పడి భారతీయుల నోట్లో నలిగి పోయిన ఈ సామెతను పరోక్షంగా విమర్శించే సామెత మరోటి. "సంగీతానికి చింత రాయలు రాల్తాయటండీ" అనేది.

నిరుపేదగా బహుబాధల్ననుభవించిన వాడు విరక్తిగాపలికే సామెత "గొంగట్లో తింటూ వెంట్రుకలున్నాయని బాధపడ్డం

(మిగతా 6వ పేజీలో)

స్వాగతం

రాజ్యకాంక్షో -
పదవీ వ్యామోహమో..... !?
నీ నోరూ నా నోరూ కట్టేసి
బ్రతుకుల్లో బూడిదజల్లి
కులుకుతున్నారు.....
దేశమింతగా మురిగిపోతోందేం?
రొమ్ములు ఎండిన తల్లులు-
డొక్కలు ఎగరేస్తున్న
పసిగుడ్లు-
దాహంతీర్చి మూలవడ్డ
చెరుకు పిప్పులు-
-నిరుద్యోగులు, శ్రమజీవులు...
ఆదుకునేవారే లేరా!!!!
"ఉన్నాం మేం వచ్చాం,-
ఇకనించీ మీ కళ్ళల్లో ఇళ్ళల్లో
కోటి దీపాల వెలుగులు..."
అయితే మీకివే
మా స్వాగతాలు.

—పి. సత్యనారాయణశాస్త్రి

నా దేశం నవతవైపు నడుస్తోంది

నాదేశం బృందావనం
కొత్తపూలు పూస్తోంది!
నా దేశం నా జనం
నవతవైపు నడుస్తోంది!

చీకటి బ్రతుకులలో
చిరు దివ్వెలు వెలిగినవి
కూకటి వేళ్ళతో వంచన
నేడు నేల కూలినది.

మేకపన్నె పులులన్నీ
ఓడిపోయినవి నేడు.
నియంతల నిరంకుశం
నీరు కారినది చూడు.

స్వార్థజీమూతాలు
చెల్లాచెదరైనవి
తెలివెన్నెల వెలుగులు
జగతి నాక్రమించినవి.

సమభావం లోకంలో
సరోజమై విస్తరిస్తోంది!
సహృదయం గుండెలలో
సౌజన్యం పెంచుతోంది.

—లింగంపల్లి రామచంద్ర



మాయ పూలగుత్తులు

(శివ పేజీ తరువాయి)

కూ త్రు దారకు సాక్షత్కరించాడు. కృష్ణునిగాథలో కుచేలుడున్నాడు. కలియుగంలో సామాన్యమానవుడున్నాడు. కాని...ఈవాడు భాస్కర్ ఉదుయగా కుచేలుని అన్నలా, సామాన్య మానవుడి బాబులా, వంటిట్లోనున్న చీపురువుల్లా వున్నాడితను. అతనే. చిన్నవాడు అని మానించిన సత్తిగాడనే పిలిగిన్నాలా... ఉత్తరాల్లో నిన్నటి వరకు కన్పించిన రోమేంటిక్ హీరోగా సత్యాన్ని గుర్తు పట్టడానికి పావు గంటపైనే పట్టింది భాస్కర్‌కు.

"సత్యం!" బాధగా అన్నాడు భాస్కర్.

"నువ్వా! వచ్చేశావా!" జీవంలేని చిరునవ్వుముఖంలో పులుముకున్నాడు సత్యం.

"నువ్వు...ఫనిపిలేవా!" కోపంగా అడిగాడు భాస్కర్.

"కాదు. బ్రమ్మాపురపాటున వృష్టిం చిన ఆస్థిపంజరాన్ని!"

"సత్యం: ఒక్కమాట..." అడగబోయాడు భాస్కర్.

"వద్దుభాస్కర్! ఇప్పుడొద్దు. ముందు లోపలికిరా!" అనకాశమివ్వకుండా లోపలికి లాక్కుపోయాడు సత్యం.

"అట్టుటు మిసిల్స్! అపిగోదార్ రూమ్. ఇదిగో టవల్స్! ఏవస్త్రువు కావల్సినా వెతికితే ఎదురుగా కన్పిస్తుంది. కాలకృత్యాలు తీర్చుకుని, నీవ్యవహారాలుపూర్తి చేసుకో! నా కర్తవ్యం పని వుంది."

మరోమాట కవకాశం లేకుండా బయటకు నడిచాడు సత్యం. పెద్ద పెద్దంగల్లో మలుపు తిరిగాడు.

ఆశ్చర్యపోతూ, టూర్‌పేస్టు తీసుకుని, బాత్‌రూమ్‌కేసి నడిచాడు. చల్లని నీళ్ల ముఖానికేసికొట్టుకున్నాడుభాస్కర్. పావుగంట తర్వాత బాత్‌రూమ్ నుండి బయటపడి, టాంగీకట్టుకుని, ప్రక్కనున్న బెడ్‌పై వాలాడు.

సత్యం రాలేదు. అరగంటకాదు... గంటయింది. అయినా సత్యం రాలేదు. మనస్సెక్కడో ఆలోచిస్తోంది. సరదాగా పేకముక్కలు చేత్తో పట్టుకుని, జోకర్‌నితూసి, విచిత్రంగా నవ్వుతున్న సత్యం, పదిహేనువేలుచేత్తో పట్టుకుని, ఆప్రయత్నంగా నూనూగుమీసం మెలేసిన సత్యం, బక్కచిక్కిపోయి, అస్థిపంజరాని కి ఆయస్సుపోసినట్లున్న సత్యం...ఎదురుగా అర్ధంలో నవ్వుతున్నాడు. అంతలో ఏడుస్తున్నాడు. కాసేపు ఫిచ్చి కేకలేస్తున్నాడు.

గడియారం గంటలు కొట్టింది. లెక్కబెట్టాలనుకున్న భాస్కర్‌ని కదిపి గోట్టి, తన ఒడిలో తలపెట్టుకుని, లాలించి, బుజ్జగించి, జోలపాటపాడి, నిద్రలో ముంచేసింది. సత్యం...అతని రూమ్...అనలు ఆ పట్టణ పరిసరాలే గుర్తుకుతాని...దూరతీరాల్లోకి మనసు మరలి పోయింది.

"హల్లో!" విష్ చేసిందామె.

"నువ్వా!" అదిరినట్టాడతను.

"అవును. నేనే. బాగున్నావా!" చిరునవ్వు.

"నువ్వా!" బాధగా పల్కాడు భాస్కర్.

"మళ్ళీ మీ దర్శనభాగ్యమే కదువయింది." ఓరకంట చూస్తోంది.

"స్లిప్... ఆవు" అనబోయాడు కాని...

"అవునైంది. మీలాంటి మహారాజులకు మేమెక్కడ కన్పిస్తాం."

"ప్లీజ్ సుజాతా! నన్ను పిచ్చివాడ్ని చెయ్యకు!"

"మేకేం బర్రండీ పిచ్చివాళ్ళు కావడానికి. కొంచెంతీసి ప్రేమపేరుతో మరో అమ్మాయిని... యిక్కడకు తీసుకురాలేదు కదా!"

"సుజాతా!" పిచ్చిగా అరిచాడు భాస్కర్.

కాసేపు... ఆ అరుపుకన్నా ముందు గలగలా నవ్వు...సెలయేరు ప్రవహిస్తున్నట్లున్న నవ్వు...ఒళ్ళు జుమని వించే నవ్వు... నిలువునా దహించుకుపోయే నవ్వు... డిటెక్టివ్ పుస్తకం మీద తోలెలుబొమ్మ చూచిన చంటి కుర్రాడిని వణికించే నవ్వు... ప్రతిధ్వనించింది ఆ నాలుగుగోడల మధ్య. గాలితోపాటు చిందులు వేసింది.

"భాస్కర్! అనాటి సుజాత మరణించింది. ఈనాడు జాతే మిగిలింది. అదైనా ఈ జాతిలో కలిసి. కమాన్ మైడియర్...ఈనాడు...నీలాంటి ఆరాధకులే...మాబోటివారి స్వేచ్ఛాసౌధాలు. నీలాంటి బాధ్యతలేదు. చేసినా లెక్కలోకిరావు. ఈరోజు నీ ఎదురుగా ...నిర్భయంగా... నిశ్చింతగా...అతడాను, పాడతాను. ఏడుస్తాను. నవ్వుతాను. నవ్విస్తాను. సిద్ధపడతావా? ఏమంటావ్? గేలిచేసినట్టుంది.

"పాడంటాను." కటువుగా పిన్పించిందో కంఠం.

వెనక్కి తిరిగిచూడాడు భాస్కర్. ఎవరూలేరు. రూమంతా కళ్ళతో గాలించాడు. ఇద్దరూతప్ప ఇంకెవరూ లేరు.

"అంతలోనే భయమెందుకు!అమాటన్నది నువ్వేనా..." విస్పి చెప్పిందామె.

"అంటే...నేను..."

"మమ్మాటికి నువ్వే... అనాటి... సంపటన గుర్తుతెచ్చుకుందుకు ధైర్యం లేదా! అదిగో అటు చూడు." చూపుడు వ్రేలితో చూపింది సుజాత.

ఎదురుగా... వాల్ 69... దాని ప్రక్కనే త్రిబుల్‌సైజ్ ప్యాకెట్... ప్రక్కనే సైటర్...పెక్కిరిస్తున్నాయ్! గతాన్ని గుర్తుచేస్తున్నాయి.

వాల్ 69... అక్షరాలు మాయమై ప్రతిరూపం కన్పిస్తోంది.

బాటిల్ చేతిలోకి తీసుకున్నాడు. సీలుతీసి, గబగబా గొంతు తడుపుకున్నాడు. అంతకుముందే మూసిన తలుపును మళ్ళీ చెక్ చేసుకున్నాడు. త్రిబుల్ సైజ్ పెదాలపై నుంచుకుని, సైటర్‌తో పెలిగించాడునే బాబుల్ సైజ్ సైటర్ తారగా. సీసామళ్ళీ వైకిలేచింది. మరుక్షణంలో క్రిందకుజారి. కార్పెట్‌పై చోటు చేసుకుంది.

"సుజాతా!" రెండడుగులుముందుకు వేశాడు.

"ఛీ!..." తడుతూ ప్రక్కకు గెంతింది.

"హు!" హుంకరించాడు. ఏదో కొత్తశక్తి...మూతోత్తేజ...తెగింపు ...కసి...కామం...కోపం...వుబుకుకుని, తూలుడునుకూడా లెక్కచేయడం లేదు.

మరు క్షణంలో ఆమె అతని బాహువుల్లో బంధింపబడింది. అతని చేతులు ఆమెను బాదించాయి. ఆ మె గింజుకుంటోంది. అతను హత్తుకుంటున్నాడు. ఆమె రక్కుతోంది. అతను విస్పుతున్నాడు. ఏగిరి పడుతోంది. అణచి పెడుతున్నాడు. కాని...

ఈ నాడు పత్రికల్లో ఎంతమంచో రచయితల్లు స్త్రీ అబలకాదని, సబలని, హెచ్చరించినా, రాజ్యమేలుతోందని, ఉద్యోగాలు చేస్తోందని, బాగుతోందని, తూలుతోందని, మగవానితో సమానంగా గంతులేస్తోందని, పురుషునితో సమాన హక్కులు పుచ్చుకుని, "హరేరామ హరేకృష్ణ" నామజపం చేస్తోందని, అధికత్త, అవరకాశకని, ఎన్నివిధాల సమర్థించుకున్నా పలితం లేక, వ్యర్థ ప్రయాసలు, విఫల ప్రయత్నాలు... ఎన్నిమార్లు జరిగినా, పిచ్చలపిడి తనానికి, బయటకొచ్చిన పాపానికి శాపంలా, శీలంపై దండయాత్ర తట్టులేక, రక్షించుకోలేక, చివరకు విసి చేతిలో కీలుబొమ్మయి, చింపిన విస్తరిలా తయారవడమే తప్ప, అమ్మల్లు నెదుర్కొనే రాయికాలేక పోతోంది. కాలేదు కూడా కారణం,...అవి ప్రకృతి బలహీనత. భగవంతుడిచ్చిన శాపం.

చేతిలోంచి జారిపోయిన ఆమె చేతిలాగే వుంచి, బయటకు నడిచాడతను.

"వద్దు, వద్దు, గతాన్ని గుర్తు చేయకు." అరి చానేమోననుకున్నాడు.

కాని...ఎదురుగా టేబుల్‌పై సీసా మీదనున్న రెండంకెలు ఎదురుబదురై వెక్కిరిస్తున్నాయి.

"నేను గుర్తుచేయడంలేదు భాస్కర్! మీ మనస్సే ప్రతిబింబించేస్తోంది. లెటిట్ మీ: గతాన్ని గురించి ఆలోచించడం మానేశాను. "నిర్లిప్తంగా అంది సుజాత.

"అయితే దానికి పరిష్కారం... ఇదేనా దారి..." అడిగాడు భాస్కర్.

"గోదారుంది. కాని...అది నాకిష్టం లేదు. ప్రతకటం బాధకాని నన్నాసులకు గాని...భరింపగలిగే శక్తున్న వాళ్ళక్కాదు."

"సుజాతా! నేమ నిన్ను పెళ్ళి చేసుకుంటాను." రెండు చేతులు పుచ్చుకున్నాడు.

"పెళ్ళి...పదిమందిరోసు పరువును, పంచుకున్నపడతికి పెళ్ళి... అది అనాడే నీచేతుల్లో హరించింది. ఏం? పెళ్ళి లేకపోతే...యిప్పుడు నాకేం లోటు. సౌఖ్యముంది. సంతోషముంది. సుఖముంది. అస్తుంది. అయినా...మీరేనా తిరిగేది. మేమూ తిరుగుతాము. ఏం? అడ్డుకుంటావా?" రెచ్చిపోయింది సుజాత.

"సుజాతా! నువ్వేనా యిలా మాట్లాడేది!శ్రీవన్న సంగతి మర్చిపోతున్నావ్!"

"అది మీకు గుర్తు చేస్తున్నారు. అంతేనాఅయినా...అనాడు మీచేతుల్లో వదిలేసింది... ఈ రోజు ఈ చేతుల్లో అందిస్తానా? మంటగలిసిన మానవత్వాన్ని తిరిగి తెచ్చుకుని, కోల్పోయిన శీలాన్ని తిరిగి యిస్తావా? ఏంచేస్తావ్?...నాకు తెల్సు. నువ్వేంచెయ్యలేవు. చేసినా, మూన్నాళ్ళలో ముక్కుమూసుకుంటావ్! ఒక్కళ్ళ దయాధర్మాలమీద ఆధారపడడం మానేసి, చాలాకాలమయింది. ఇప్పటికైనా...కసీనం పానుభూతి చూపించి నందుకు చాలా థాంక్సు." మోహాన్ని చేతుల్తో కప్పుకుని తూలబడిపోయింది సుజాత.

వెనుదిరిగి రెండడుగులు వేసాడు భాస్కర్.

"ఏం పెళ్ళిపోతురేన్నాం? వచ్చినపని సాంతం పూర్తిచేసుకోకుండా..." అర్థోక్తిలో ఆగిపోయింది సుజాత.

"నువ్వు తీర్చగలవా? వెనక్కి తిరిగి పేలవంగా నవ్వాడు భాస్కర్.

"నేను పనికిరానా?" ప్రశ్నించింది సుజాత.

"నిన్ను ఉపయోగించుకోలేక..."

"అవును మరి,మరో అమాయకురాలు దొరికితే..."

"స్లిప్! సుజాతా! బాడిచెట్టుక్రిందకు కల్లుత్రాగడానికి రాలేదు."

"మరెందుకోచ్చినట్లు..."

ఆ కల్లుని దిగదుడుపు కుపయోగించడానికి."

అలాగా! ఎవరికి పట్టింది దయ్యం. దానివలన కలిగేలాభం...పర్వాలేదు. కూడ్చుని చెప్పండి." కుర్చీముందుకు లాగింది.

సూటిగా కళ్ళలోకిచూచాడు భాస్కర్. చటుక్కున చూపుతప్పించింది సుజాత. తాపీగా సిగరెట్ ముట్టించి, రెండు దమ్ములు లాగాడు భాస్కర్.

"ఉద్యోగమిచ్చే మేనేజర్‌ను ఒక్కరోజు సంతృప్తిపరచాలి." కళ్ళమూసుకుని తాపీగా పల్కాడు భాస్కర్.

"మీకు ఉద్యోగం కావాల్సి వచ్చిందా?"

"వద్దాడు. సత్యానికి..."

"సత్యానికా! అంటే... ఒకనాడు నా కొంగుతగిలి, పరిరంభణాలు చేసిన అర్భకుడికా!" ఆశ్చర్యంగా అడిగింది సుజాత.

"అవును" "దీనివలన మీకు కలిగే లాభం..."

"స్నేహం. ఆత్మీయత." "అంతటి సహృదయత ఎప్పుడినుండి?"

"అది పుట్టిననాటినుండి. నాకుతెలిసి నప్పటినుండి."

"సరే! ఎప్పుడు?" "రేపు రాత్రికి!"

"అలాగే!" లోపలికి పోలోయింది.

"మరి పత్రికా..." "ఇవ్వండి...."

పుచ్చుకుంది.

"ఇదిగో అబ్బాయ్..." రెండు నోట్లు తీశాడు భాస్కర్.

"అక్కర్లేదు. ఆత్మీయతన్నది మీకే కాదు. మాకూ వుంది." తలాడిస లోపలికి పోయి తలుపు మూసుకుంది.

నిశ్చేష్టుడయ్యాడు భాస్కర్ కవరు ప్రక్కన పెట్టి, రెండో కవరు అందుకుంటూ యాంత్రికంగా తెరచి వుంచిన పిట్టోడిని చూచాడు.

"సంపదమీద ఆదారపడకు. సత్ప్రవర్తన మీద ఆధారపడు" సి. సైరస్ మూర్తి వెక్కిరించింది.

ఏమాకుటున్న చేతుల్తో రెండో కవరు విప్పాడు.

భాస్కర్ గారికి,

చివరి నమస్కారములు.

అనాడు మీచేత బలాత్కారంగా కీలాన్ని కోల్పోవడముండే, అమాయకుడైన సత్యాన్ని ప్రేమించాను. కాని, వ్యక్తంచేయలేక పోయాను. చేసేలోగా మీచేత చెప్పలుడిగినదాని నయ్యాను. జీవితంలో ఏకాకినయిన నేను వేశ్యనయినా... మంచికి మరోపేరైన, నాన్నేహితురాలిని అదార్శస్త్రీ ఆశ్రయించవలసి వచ్చింది. తర్వాత మరో దారిలేక అమె ఆశ్రయంలోనే వుండిపోవలసివచ్చింది...అన్నదే...అనాడు. సత్యానికి ఉద్యోగమిప్పించే దారిలో ఆమెకోసం అక్కడికి వచ్చారు.

నమయానికి అమె లేకపోవడం. మీమీదుండే దేవ్వంచేత మిమ్మల్ని రెచ్చగొట్టడానికి వేళ్ళలా నటించాను. కాని, నాన్నేహితురాలిని పంపించి, సత్యానికుద్యోగం వచ్చేలా చేసాను.

ఒకనాడు సత్యం కన్పించాడు. నేనింట్లోలేని సమయంలో వైడింగ్ జరిగినాన్నేహితురాలుపట్టుబడి నప్పుడు. సత్యం నాకాశ్రయం కల్పించాడు. అది ప్రేమగామారి, పెళ్ళివరకు వచ్చింది.

కాని, సత్యంసంసారావికస స్థుడని తెలుసుకుని, నాతో పాటు అతను కుమిలి పోయాడు. ఒకనాటి నా మాట తొందరపాటుద్వారా మన పరిణయాన్ని తెలుసుకున్న సత్యం, మనని కలపాలని ఉద్దేశపడ్డాడు. మిమ్మల్ని రప్పించాలని ప్రయత్నించాడు. ఆ ప్యాయింట్ మెంటార్డర్ రప్పించాడు. మీరు వస్తున్నారని తెలిసి. సత్యంపండి దూరంగా పారిపోయాను.

కాని, పట్లర్గార్డెన్స్‌దగ్గరమిమ్మల్ని చూచి, ఆటోలోపెంపడించాను, మీగదికి వచ్చాను. ఆసంగతి మీకు తెలియక పోవచ్చును. మత్తులోనున్న మిమ్మల్ని, మీ మారని వాతావరణాన్నిచూచి విరక్తి చెందిన ఈ జీవితంనుండి నిద్రమించాలని నిశ్చయించుకున్నాను. ఆశపడ్డాను. కాని, భంగపడ్డాను.కాని. శ్రీగా నేను చెప్పుకోవలసినది కొంతవుంది. నేను కళంకినికాదు. వేశ్యనంత కన్నాగాదు.

కాకపట్టింది సత్యమేకాని, నా అణువుణువునా ఆక్రమించుకున్నది మాత్రం మీరే! సత్యం ద్వారా మీమంచితనాన్ని అర్థంచేసుకున్నా, మీతోముందుకు సాగే ధైర్యంలేక. మీపైద్వేషం తంపుకోలేక.. ఈ బంధాలనుండి విముక్తురాలిని గావాలని కోరుకుంటున్నాను.సౌఖ్యానికి తప్పుదారి మోసం. దురలవాట్ల ద్వారా మనం పొందేసుఖాలన్నీ మనం చుట్టుకోగానే అంతర్ధానమయ్యే మాయాపువ్వుల గుత్తులవంటివని గుర్తిస్తారని ఆశిస్తున్న సుజాత."

వతుపు క్రింద ఉంచాను.

ఈ అల్పాని చివరి కోరికను మనసారా తీర్చగలవని ఆశిస్తూ... అనంత ఆకాశంలో దూరతీరాల్ని వెతుకుతూ పోతున్న...నీమిత్రుడు సత్యం."

నిశ్చేష్టుడయ్యాడు భాస్కర్ కవరు ప్రక్కన పెట్టి, రెండో కవరు అందుకుంటూ యాంత్రికంగా తెరచి వుంచిన పిట్టోడిని చూచాడు.

"సంపదమీద ఆదారపడకు. సత్ప్రవర్తన మీద ఆధారపడు" సి. సైరస్ మూర్తి వెక్కిరించింది.

ఏమాకుటున్న చేతుల్తో రెండో కవరు విప్పాడు.

భాస్కర్ గారికి,

చివరి నమస్కారములు.

అనాడు మీచేత బలాత్కారంగా కీలాన్ని కోల్పోవడముండే, అమాయకుడైన సత్యాన్ని ప్రేమించాను. కాని, వ్యక్తంచేయలేక పోయాను. చేసేలోగా మీచేత చెప్పలుడిగినదాని నయ్యాను. జీవితంలో ఏకాకినయిన నేను వేశ్యనయినా... మంచికి మరోపేరైన, నాన్నేహితురాలిని అదార్శస్త్రీ ఆశ్రయించవలసి వచ్చింది. తర్వాత మరో దారిలేక అమె ఆశ్రయంలోనే వుండిపోవలసివచ్చింది...అన్నదే...అనాడు. సత్యానికి ఉద్యోగమిప్పించే దారిలో ఆమెకోసం అక్కడికి వచ్చారు.

నమయానికి అమె లేకపోవడం. మీమీదుండే దేవ్వంచేత మిమ్మల్ని రెచ్చగొట్టడానికి వేళ్ళలా నటించాను. కాని, నాన్నేహితురాలిని పంపించి, సత్యానికుద్యోగం వచ్చేలా చేసాను.

ఒకనాడు సత్యం కన్పించాడు. నేనింట్లోలేని సమయంలో వైడింగ్ జరిగినాన్నేహితురాలుపట్టుబడి నప్పుడు. సత్యం నాకాశ్రయం కల్పించాడు. అది ప్రేమగామారి, పెళ్ళివరకు వచ్చింది.

కాని, సత్యంసంసారావికస స్థుడని తెలుసుకుని, నాతో పాటు అతను కుమిలి పోయాడు. ఒకనాటి నా మాట తొందరపాటుద్వారా మన పరిణయాన్ని తెలుసుకున్న సత్యం, మనని కలపాలని ఉద్దేశపడ్డాడు. మిమ్మల్ని రప్పించాలని ప్రయత్నించాడు. ఆ ప్యాయింట్ మెంటార్డర్ రప్పించాడు. మీరు వస్తున్నారని తెలిసి. సత్యంపండి దూరంగా పారిపోయాను.

కాని, పట్లర్గార్డెన్స్‌దగ్గరమిమ్మల్ని చూచి, ఆటోలోపెంపడించాను, మీగదికి వచ్చాను. ఆసంగతి మీకు తెలియక పోవచ్చును. మత్తులోనున్న మిమ్మల్ని, మీ మారని వాతావరణాన్నిచూచి విరక్తి చెందిన ఈ జీవితంనుండి నిద్రమించాలని నిశ్చయించుకున్నాను. ఆశపడ్డాను. కాని, భంగపడ్డాను.కాని. శ్రీగా నేను చెప్పుకోవలసినది కొంతవుంది. నేను కళంకినికాదు. వేశ్యనంత కన్నాగాదు.

కాకపట్టింది సత్యమేకాని, నా అణువుణువునా ఆక్రమించుకున్నది మాత్రం మీరే! సత్యం ద్వారా మీమంచితనాన్ని అర్థంచేసుకున్నా, మీతోముందుకు సాగే ధైర్యంలేక. మీపైద్వేషం తంపుకోలేక.. ఈ బంధాలనుండి విముక్తురాలిని గావాలని కోరుకుంటున్నాను.సౌఖ్యానికి తప్పుదారి మోసం. దురలవాట్ల ద్వారా మనం పొందేసుఖాలన్నీ మనం చుట్టుకోగానే అంతర్ధానమయ్యే మాయాపువ్వుల గుత్తులవంటివని గుర్తిస్తారని ఆశిస్తున్న సుజాత."

శ్రీమద్భాగవతాయణ మధురస విస్యందిని–21

పంచకోశ విజ్ఞానము

స్థూలదాలివృద్ధికి జీర్ణక్రియ [ఆహార గ్రహణము] అవసరమగునది యు, ఆజీర్ణక్రియను నిర్వహించు ప్రత్యేక యంత్రాంగము గలదని యు, నట్టి యంత్రము సక్రమముగా తనపని నిర్వహించుట వలననే ప్రాణులు జీవింపగలుచున్నవనియు, సామాన్య విజ్ఞాన శాస్త్రముతో పరిచయము గలవారికి ని, అట్టి ప్రత్యేక యంత్రాంగము లోని వివిధ భాగములును,వాని చర్యలును శరీర నిర్మాణశాస్త్రజ్ఞులకును వివులముగా తెలిసియున్నవి. [జీవరసాయన శాస్త్రమున నీభాగముల సమగ్ర వివరణ గలదు.] ఇవన్నీ వివిధ పదార్థములను ప్రత్యేకముగా గ్రహించి, తుదిం చి జీర్ణించుకొనకున్నను వాయువుల సహాయమున నీజీర్ణక్రియను [శరీరధారణ క్రియను] జరుపుటకు వలయు యంత్రాంగము దేహమునగలదా యను వివరణ [ఆధునికవైద్య శాస్త్రజ్ఞులకంతగా తెలియరామన్నను] గూర్చి ప్రాచీనులు వెలువరించిన అభిప్రాయముల విట స్థూలముగా పరికింతము.

భూమియందును, జలములందును గల అన్నిమూలకములును సూర్యరశ్మి వలన పిచ్చినట్లు జేయబడి, వాయువులందు తేరుచుండును. ప్రకృతి సిద్ధముగా, అయత్నకృతముగా, సహజముగా, విట్లు మూలకములన్నియు విచ్చినట్లు జేయబడి వాయుమండలమున [వాతావరణమున] తేరుటను, "రశ్మ్యుద్గారత" యందురని విజ్ఞానశాస్త్రము వివరించుచున్నది.

పదార్థములనుండి ఇట్లు విడివడిన అణువులు–రసాయనిక చర్యవలన— వాయువులందును,జలములందును,వాతావరణమందును తేరునుగాన శరీరము గ్రహించి – జీర్ణించుకొని–ప్రాణధారణ జేసి కొనగల్గునా అన్నచో నట్లు వలనుగాదు. జీర్ణావయవముల సహాయమున మాత్రమే ఈ కార్యము నిర్వహింపవలసియుండు కనుక ఆ జీర్ణావయవములు గల్గుట ఆట్టిప్రకిర్యయొకటి గలదనుటను గుర్తింప జేయును గదా.

అట్లాయా రూపములనున్న ప్రాణధారణకు–పోషక పదార్థముల మహిమ వివరించిన సూక్ష్మశక్తి– [దేవీశక్తి] మరల శాశ్వత జీవశక్తి –[ప్రాణశక్తి] [జీవశక్తి యందును]గా నెట్లు పరిణమించును?

గాయత్రీ పంచ శీర్షములలియు, శివునకు పంచముఖములనియు, చేర్కొనబడిన పంచకోశములు,[పంచతుదను ప్రవిశ్య సచ్చత్యద్భావవత్. విదుత్రం చానిర్వక్తంచ నిలయనం దాని లయనం, విజ్ఞానందా విజ్ఞానంచ, సత్యం చానృతంచ సత్యమభవత్ యదిదంకించ తత్సత్య మిత్యాచక్షతే"

సిద్ధాంత శిరోమణియు

"శివతత్త్వాత్మకుడున్నవాం జగదస్యాన్నవిధ్యాతే" యనుచున్నది. పీర వైపులు తెల్పునట్లు "యేకోత్తర శత స్థలాత్మకమైన లింగాంగ సామరస్యము [అప్పటికి దెలియవచ్చిన 105 మూల

(మిగతా 6వ పేజీ 1వ కాలంలో)

పయిడిపాటి వేంకట రంగారావు

హతము–మణిపురస్థానము–స్వాధిష్ఠానము–మూలాధారము–అజ్ఞా–ముద్ధావన [ప్రతిగల దేవత అజ్ఞాచక్రము–మజ్జా – హరిద్రాన్న [ప్రతిగల దేవత. సహస్రదళపద్మము – శుక్ల – పర్వోదన పక్షగల దేవత.

(ల. స. నా. స్తోత్రము శ్లోకసంఖ్య-97–109)

శ్రీచక్రమున నున్న శతకోణము లైదును పంచకోశము లందురనుట నిట జ్ఞప్తియందుంచుకొనదగును!

* * *

మరల నొక పట్టిక రూపమున నిట్లే శివునికి, వాయువులకు గల సంబంధమును గూడ నిట జూచుకొందము–

				హస్తమున నున్న ఆయుధము	శక్తి నామము
తేజోర్ధము	తత్త్వము	చక్రము	వాయువు	శివుని రక్షణ	
సద్యోజాత	భూ తత్వ	ఆధార	అపాన	వరుణ	క్రియాశక్తి
వామదేవ	జల "	స్వాధిష్ఠాన	ప్రాణ	అరయ	ఇచ్ఛా
అఘోర	అగ్ని "	మణిపూరక	ఉదాన	భూల	జ్ఞాన
తత్పురుష	వాయు "	అనాహత	వ్యాన	వజ్ర	అతిశక్తి
ఈశాన	ఆకాశ "	విశుద్ధ	సమాన	ఖడ్గి	—

[ఉప వాయువు లాయా ప్రధాన వాయువులకు సహాయకారులు] పంచశీర్షములు – పంచతత్త్వములు – పంచకోశములు – సమానార్థములనుటకీ రెండు పట్టికలను సరిపోల్చి చూచి [వివరణ జాలకున్నచో] – గాయత్రీ మంత్రమున గల– "ప్రాణాపాన సాంఖ్యాయన వగోత్రా – పంచశీర్షా" యను వాయు ప్రస్తావన యు ననుసంధించికొన వచ్చును.

* * *

పంచభూత తత్త్వాత్మకములైన శివ శిరస్సులకును, ఖండిలివీ చక్రముల కును, శరీరాంగములైన త్వఙ్మాంసాస్థి మజ్జా శుక్రములకును, ఆహారములకును ప్రాణాపానాది వాయువులకును, మూలకములకునుగల సంబంధము వివులముగా వివరించిన ప్రాణశక్తికిని–ప్రాణధారణ శక్తికిని – వీనితోడేడియో సంబంధము గల్గుట స్పష్టమగును. ఐనచో అస్మదీయ సాధనకు ఉపయోగములగు మూలకము లేవి? అని జీర్ణకోశ సాయమునగాక వేరొక విధముగా శరీరము గ్రహింపగల్గునా? ఇంచుక వివరణ గావించుకొందము.

* * *

శ్వేతాశ్వతరోపనిషత్తునందలి తుక్రింది మంత్రములను గమనింతము.

"పరాస్యశక్తిర్వివిధైవ శ్రూయతే స్వాభావికీ జ్ఞాన బల క్రియాచ" (6.8)

"యదాతమ స్తన్నదివా నరాత్రి న్న సన్న చా సచ్ఛివ ఏవకేవలః తదక్షరం తత్పవితుర్వరేణ్యం ప్రజ్ఞాచ తస్మాత్ ప్రసృతా పురాణీ" (4.18)

ఈ మంత్రమునగల "స్వాభావికీ–బల–సవిత్ [సూర్య] శివ – గాయత్రీ మంత్రాక్షర శబ్దములు" స్వాభావిక జ్ఞానమునకు [శరీర శక్తికి] శివ–సూర్య–గాయత్రీ దేవతలకన్యోన్య సంబంధము గలదని స్పష్టపడునగా – భాస్కరరాయ విరచిత శ్రీచక్రభాష్యమునగల–ఆశీర్వచన పాఠక శక్తుల యొక్కయు ప్రాణాపానాదుల యొక్క ప్రస్తావన ప్రాణశక్తికి శైవసాహిత్యముతో నున్న హిత సంబంధము గలదని మనువు చున్నది.

మూలకము లన్నిటియందును శివ శక్తి సామరస్యముగలదని "శక్తిరేవా సందవల్లి". ఇట్లనుచున్నది:–

"సో కామయత, బహుస్యాం ప్రజాయేయేతి, సతపోతప్యత, సత సృష్ట్వా, ఇదంసర్వమసృజత యదిదం కించ తత్సృష్ట్వా, తదేవాను ప్రావిశత్

తదను ప్రవిశ్య సచ్చత్యద్భావవత్. విదుత్రం చానిర్వక్తంచ నిలయనం దాని లయనం, విజ్ఞానందా విజ్ఞానంచ, సత్యం చానృతంచ సత్యమభవత్ యదిదంకించ తత్సత్య మిత్యాచక్షతే"

సిద్ధాంత శిరోమణియు

"శివతత్త్వాత్మకుడున్నవాం జగదస్యాన్నవిధ్యాతే" యనుచున్నది. వీర వైపులు తెల్పునట్లు "యేకోత్తర శత స్థలాత్మకమైన లింగాంగ సామరస్యము [అప్పటికి దెలియవచ్చిన 105 మూల

మనువుదృష్టిలో మహిళ

మనువును గూర్చి వేరే ప్రత్యేకంగా చెప్పవలసిన అవసరం లేదు. మనుధర్మశాస్త్రం మనకున్న ఇతర ధర్మశాస్త్రాలన్నింటిలో గొప్పగా చెప్పుకోదగ్గ విషయం అందరికీ తెలిసిందే—. అయితే మను స్త్రీని నీతంగా- పనికి మాలిన వస్తువుగా చూశాడనే అపవాదు ఉంది. కాని మనువు స్త్రీకిచ్చిన అత్యున్నతస్థానం గాని– స్త్రీని మానసికంగా, శారీరకంగా విశ్లేషించిన విప్లవాత్మకమయిన తీరునుగానీ ఎవ్వరూ అవలోకించినట్లు లేదు.మనువు స్త్రీని అడిగగా, అబలగా మాత్రమే చిత్రించి పూర్తి అన్యాయం చేశాడనడం మనం పింటాం అదే ఏ సిగ్మండ్ ఫ్రాయిడో చెప్పినట్లయితే 'వహ్వా' అనేవారు మన భారతీయులు. అంతే కాకుండా భారతీయ తత్త్వాన్ని– భారతీయులేవ్వరూ అవగాహన చేసుకోకపోవడం–వాత్సాల్యంలేదు అని మీ భారతీయ తత్త్వం అని చెప్పించుకోవడం కూడా మనకు సంక్రమించిన సంప్రదాయం. ఫ్రాయిడ్, మాక్‌డోనల్, బర్రిడిల్ కీన్, మాక్స్ ముల్లర్ లాటి ప్రాచ్యవేత్తలు చెప్పేదాకా— మన భారతీయ తత్త్వం ఎంతటిదో —ఏమిటో శేషగిరిరావోనాన్ని తండార్కర్, రాధాకృష్ణన్ లాటి వాళ్లు కూడా నిరాకరించలేదు. సరే — ఏది ఏమయినా మనువు స్త్రీని విశ్లేషించిన విప్లవాత్మకమయిన తీరు మనకొంత నేనిక్కడ నిరూపించాలనుకోవడం— ప్రాచీనతని ప్రాచీనత గానే చెప్పాలనే వితండవాదులకు, ప్రాచీనతలో ఆధునికతను చూడడం ఇద్ద దండగ అనే 'సోకాల్డు' ఆధునికవాదులకు— నా ఈ వ్యాసం నచ్చకపోవచ్చు. విన్నటి ప్రాచీనతని నేను నేటి ఆధునిక దృష్టితో చూడాలనీ— నేటి ఆధునికత రేపటికి నిన్నటి ప్రాచీనత కాక తప్పదనీ నిన్న పించుకుంటున్నాను.

సమాజమనేది మానవుల సముదాయమే గాక సంయుక్త సృష్టి అనిగట్టిగా నమ్మినవారు మనువు. అందులో స్త్రీ పురుషుల పాత్రని ఎక్కడి కక్కడ నియమబద్ధం చేశారు. అట్టి సమాజంలో స్త్రీకి– ఆమె మానసిక శారీరక శక్తులకు తగినవిధంగా ఆమె స్థానాన్ని నిస్సంకోచంగా నిర్ణయించారు. స్త్రీల నెప్పుడూ ఆయన తరించక తప్పని అవసరమే జీవులుగా భావించక–పురుషుడితో సమానంగా సమాజ శ్రేయస్సులో భాగంగా చూడగలిగారు. మానవుడి పురోభివృద్ధి– స్త్రీ లేకుండా, స్త్రీ అండదండలు— సహాయ సహకారాలు లేకుండాజీవన్మరణమని కచ్చితంగాచెప్పారు పురుషుడికి ప్రకృతి ఇచ్చిన శారీరక శక్తులు – స్త్రీ మానసికంగా దోహదం చేయనంత కాలం వ్యర్థ ప్రాయమని చెప్పి. ఇక్కడ స్త్రీ మానసికోన్నత్యాన్ని జాటారు ప్రపంచంలో మానవ సృష్టి స్త్రీ లేకుండా అంటే స్త్రీ అవసరం లేకుండా జరగదనేది వచ్చి నిజం. ఈ మధ్య సృష్టికి కారణభూతం స్త్రీయే ఎందుకు కావాలి అనే ప్రకృతి సిద్ధమైన ప్రశ్నలు వేయకనే కాక–స్త్రీ అవసరం లేకుండా సృష్టి జరగగల అవకాశాలను శాస్త్రీయ పరిశోధనల ద్వారా పరిశీలించి — స్త్రీ గర్భం ద్వారా గాక టెస్ట్ ట్యూబ్‌లో మానవ సృష్టికి వేసిన ప్రతిమ నిరాశానాలు ఎక్కడికి దారి తీస్తాయో చేచి చూడవలసిందే. ఇప్పటి వరకు తేలింది మాత్రం స్త్రీ అవసరం లేకుండా మానవ సృష్టి అసాధ్యం అన్న మనువు భావనం నిజమేనని. అంతే కాక స్త్రీ అంటే వేరే ప్రత్యేకం ఏమీ కాదని. పురుషుడి లోని భాగమేనని — పురుషుడు స్త్రీలోని భాగమేనని చెప్పారు. ఇద్దరూ ప్రపంచ పుటిడుసుకి రెండు చక్రాలుగా చెప్పారు. ఇద్దరి అవశ్యకత సమానంగా చూడగలిగారు స్త్రీ సమాజ సారథ్యంలో ఎంత వరకు పాలుపంచుకోగలదో అంత/మాత్రమే ఆమెకు స్థానంగా పొందువరిచారు.ఆమె సామర్థ్యానికి మించి స్త్రీ అవశ్యకతని నిర్ణయించి సమాజసంక్షేమానికి దారితీసే పరిస్థితులు కల్గించకు–సమాజావసరాలకు ఆమెను సంపూర్ణంగా వినియోగించుకోవడం